**9వ రోజు**

**ఇకపై మనం భయపడి దాక్కోవాల్సిన అవసరం లేదు**

**కీర్తన 51:1-12**

**కంఠస్థ వాక్యం: కీర్తన 51:10**

**దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము**

**నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.**

**1. ఇకపై దాచడం ఆపివేయాలి**

⇒ దావీదు 51వ కీర్తనలో ఇలా అన్నాడు:

"నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి నా పాపమెల్లప్పుడు నాయెదుట నున్నది."

⇒ ఏ ఏ విషయాలలో ఇకపై నేను దాచడం, లేక సాకులు చెప్పడం లేదా సమర్థించుకోవడం మానేయాలి?

**2. కనికరము కొరకు ప్రార్థించండి**

⇒ దావీదు ఇలా ప్రార్థించాడు: "దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము."

⇒ వివరణలు ఇవ్వకండి.

ఎవరి మీద నిందలు వేయకండి.

కేవలం దేవుని దగ్గరకు రండి.

⇒ ఈ రోజు ఆయన కనికరం కోసం నేను దేనిని తీసుకురావాలి?

**ప్రార్థించండి:**

"ప్రభువా, నా మీద కనికరం చూపించి, దీని నుండి నన్ను కడిగివేయి..."

**3. నూతన హృదయం కోసం ప్రార్థించండి**

⇒ దావీదు కేవలం క్షమాపణ మాత్రమే కోరలేదు. దావీదు ఇలా ప్రార్థించాడు:

"దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము."

⇒ నా చుట్టూ ఉన్న పరిస్థితులే కాకుండా, నా అంతరంగంలో ఏది మారాలి?

**ప్రార్థించండి:**

"ప్రభువా, ఈ ఈ విషయాలలో నా హృదయాన్ని మార్చు..."

**4. ఇకపై నేను ఏమి చేయాలి?**

నిజమైన పశ్చాత్తాపం ఒక నిజమైన స్పందనకు దారితీయాలి.

⇒ నా తదుపరి అడుగు:

**5. నా ప్రార్థన:**

**"ప్రభువా, నేను ఇంకా దాచిపెడుతున్నదాన్ని నాకు చూపించు."**

**"ప్రభువా, నన్ను కరుణించు."**

**"ప్రభువా, నాలో శుద్ధ హృదయాన్ని పుట్టించు."**

**గుర్తుంచుకోవలసిన మూడు మాటలు**

1. **నిజాయితీ**

   ఇకపై దాచడం ఆపాలి

2. **కరుణ**

   దేవుని నుండి దూరముగా పారిపోకూడదు, ఆయన దగ్గరకు పరుగెత్తాలి

3. **మార్పు**

   కొత్త హృదయాన్ని దేవుని నుండి పొందుకోవాలి.